పల్లవి 1: ఊరికే అలా ఊపిరాపకే వున్న ప్రేమను లేదంటూ

ఉరితీయకే ....కోపమా నా మీదే ...

సొంతవాడితో పంతమెందుకే నా మనస్సును

దూరంగా విసిరేయకే ....నేరమేం ...చేసిందే ...

పల్లవి 2: ప్రాణంగా ....నిన్నే ప్రేమించానే .....బాణంలా గాయం చేయొద్దే ....

నువ్వుండే ...గుండెలో ......||పల్లవి 1||

పెదాల పైన ...పదాలు కానీ నిజాన్ని చూసాను నీ కళ్ళల్లో

ఎదలంత నన్నే ..దాచావు కానీ .....అబద్ధమంటావూ ఈ వేళలో ....

అంతులేనంత ప్రేమంతా యేదే ...??? ఇపుడు ఏ కొంచము కానరాదే ....

నటనలు వదలవే...నిన్నటిలా నువ్వు లేవే ....||పల్లవి 2&1||

ఓ ఓ.ఓ .ఓహో..ఓ ...వీడుకోలని నిన్ను వీడినా ...వాడిపోదులే యదలోని నీ సంతకం ...

నువ్వు ...నా జీవితం ...జీవితం ...ఓఓఓ ...

ఒంటి దారిలో జంటనీడగా తోడు ఉండదా ఇన్నాళ్ల నీ జ్ఞాపకం ...

మరువదే నా ప్రాణం ....ప్రాణం ....అనుకుంటే ...అన్నీ జరిగేదేనా ...జరిగేదేనా ...????

నిజమయ్యే వీలే లేకున్నా ....నీ కలలో జీవించని ....జీవించని ||పల్లవి 1|| ....జీవించనా



Contributed By: VN